క్లుప్తంగా

ఇఫ్తార్ విందులో జిల్లా నేతలు



భట్టికి కృతజ్ఞతలు చెబుతున్న జావీద్

ఖమ్మంవన్‌టౌన్: రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యాన శుక్రవారం హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, నాయకులు రబ్బానీ, వసీం తదితరులు పాల్గొని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులను కలిశారు.

రైతులకు అవగాహన

కామేపల్లి: స్థానిక రైతు వేదికలో రైతులకు మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి శుక్రవారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలు, రసాయన ఎరువుల వినియోగం తగ్గించుట, పచ్చి రొట్ట ఎరువుల వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారుల సూచనలు పాటించి రైతులు పంట దిగుబడిని పెంచుకుని ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీకన్య, రైతులు పాల్గొన్నారు.

టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా బాధ్యులు



జగదీశ్‌ను సన్మానించి శుభాకాంక్షలు చెబుతున్న టీఎన్జీఓస్ నాయకులు

ఖమ్మం సహకారనగర్: టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్‌ను ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు కొణిదన శ్రీనివాస్, పొట్టపింజర రామయ్య, గంగవరపు బాలకృష్ణ, గుంటుపల్లి శ్రీనివాస్, జైపాల్ తదితరులు మాట్లాడుతూ.. జిల్లాలో టీఎన్జీఓస్ కార్యాలయానికి తాళం వేసి ఉండడం వల్ల సంఘం కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని, తక్షణమే సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, శ్రీధర్‌సింగ్, తాళ్లూరి శ్రీకాంత్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

సంతాపం..

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కోశాధ్యక్షుడు పుల్లఖండం రమేష్, దాల్ మిల్ శాఖ ఈసీ సభ్యుడు పుల్లఖండం సురేశ్ మాతృమూర్తి భద్రకాళి(82) శుక్రవారం మరణించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షుడు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం ,ఉపాధ్యక్షులు సోమ నరసింహారావులతో పాటు మన్నెం కృష్ణ, తల్లాడ రమేష్, కమర్తపు మురళి, దిరిశాల వెంకటేశ్వర్లు, పాయల నాగేశ్వరరావు, తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతిని తెలిపారు.

సీడీసీ మాజీ చైర్మన్‌కు తప్పిన ప్రమాదం

నేలకొండపల్లి: చెరుకు అభివృద్ధి మండలి(సీడీసీ) మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. మండలంలోని మండ్రాజుపల్లికి చెందిన ఆయన శుక్రవారం తన కారులో నేలకొండపల్లి బయలుదేరాడు. మండల కేంద్రానికి రాగానే మూలమలుపు వద్ద ఒక్కసారిగా వచ్చిన టిప్పర్ కారును ఢీకొట్టింది. అయితే, పెను ప్రమాదం తప్పగా కారు ముందు భాగం దెబ్బతింది. దీంతో ట్రాఫిక్ నిలిచిగా పోలీసులు చేరుకుని రాకపోకలను క్రమబద్ధీకరించారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	3
వంకాయ	26		20
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	26		20
కాకర	36	చుక్కకూర	3
బీర	46		20
దొండ	16	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	110	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	56		30
క్యారెట్	30	పుదీన	1
క్యాప్సికం	66		20

-ఖమ్మం వ్యవసాయం

నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఖమ్మంమయూరిసెంటర్: 57వ డివిజన్‌లో శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంఅర్బన్: ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 49వ డివిజన్‌లో రూ.70.21 లక్షలు, 57వ డివిజన్ వికలాంగుల కాలనీలో రూ.72 లక్షలు, 27వ డివిజన్ శ్రీనివాసనగర్‌లో రూ.74 లక్షలతో చేపట్టే సీసీ రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాక రూ.25 కోట్ల అంచనాలతో చేపట్టే ఖమ్మం – కొదుమూరు రోడ్డును 4 లైన్ల రహదారిగా చేసే అభివృద్ధి పనులతో పాటు నగరంలోని 2, 5, 8, 15 డివిజన్ల పరిధిలో చేపడుతున్న డ్రెయిన్లు, సీసీ రోడ్లు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శ్యామ్‌ప్రసాద్, పీఆర్ ఎస్‌ఈ చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు కృషి..

ఖమ్మంరూరల్: ప్రజలకు ఆహ్లాదం పంచేలా మున్నేరు, గురుదక్షిణా ఫౌండేషన్ ప్రాంతాలు ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పోలేపల్లిలో గల గురుదక్షిణా ఫౌండేషన్‌లో లెఫ్ట్ కెనాల్ స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన తుమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇక్కడ యోగా నేర్చుకునే వారికి, స్విమ్మింగ్ చేసేవారికి అవసరమైన రోడ్లు, విద్యుత్ లైట్లు, మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చాగంటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ బండి వెంకటేశ్వరరావు, జి.వెంకటాచారి, వి.లక్ష్మయ్య, బి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పనిచేసే వివిధ విభాగాలకు చెందిన కార్మికులకు శనివారం ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతులు, మార్కెట్ వర్గాలు పాల్గొనాలని కోరారు.

తుమ్మలకు వినతి..



మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: జిల్లాలోని నిరుపేద ఆటోడ్రైవర్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యాన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శనివారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు విప్లవ్ కుమార్, ఉపాధ్యక్షుడు బొల్లిని నాగరాజు, కోశాధికారి తోట సైదులు, నగర అధ్యక్షుడు జంగిపల్లి ప్రసాద్, ప్రభాకర్, నరసింహారావు, వెంకట్, జానీ,గోపాల్, బాలక్రిష్ణ, శంకర్, గోపి, నాగ హుస్సేన్ తదితరులున్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కిషిందర్‌రావు

ఖమ్మంగాంధీచౌక్: నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి, గ్రూప్స్, డీఎస్సీ పోస్టులు పెంచాలని తదితర డిమాండ్లతో శుక్రవారం నగరంలోని కేంద్ర గ్రంథాలయం వద్ద నిరుద్యోగులు ఆందోళన చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, గ్రూప్స్ 1, 2, 3 పోస్టుల సంఖ్య పెంచాలని, మెగా డీఎస్సీ వేయాలని, రిటైర్‌మెంట్ వయసును తగ్గించి యువతకు అవకాశం కల్పించాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పక్షాన హైదరాబాద్‌లో ఉద్యమం చేస్తున్న ఓ అకాడమీ ఫ్యాకల్టీ అశోక్‌కు సంఘీభావంగా ఈ ఆందోళన నిర్వహించినట్లు కార్యక్రమ నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ అకాడమీ ఫ్యాకల్టీ కిషిందర్‌రావు, రామకృష్ణ, శ్రీకాంత్, త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

పశువుల్లో గాలికుంటు నివారణకు టీకాలు



గేదెకు టీకా వేస్తున్న డాక్టర్ హరీశ్

ఖమ్మంరూరల్: పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు తక్షణమే టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ అనంతు హరీశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుదిమళ్లలో పశువులకు టీకా వేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి, ఇతర కాల వ్యాధులు వస్తాయని, వాటి నివారణ కోసమే టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రైతు పశువులకు టీకా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రవికుమార్, ఖాజాపాషా, కృష్ణ, గోపాల మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

'విన్‌ఫీల్డ్'లో అవగాహన

ఖమ్మంసహకారనగర్:నగరంలోని విన్‌ఫీల్డ్ హైస్కూల్‌లో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిశోర్‌కుమార్, పోలవపు శ్రీకాంత్‌లు మాట్లాడుతూ.. విద్యార్థులు ఏ పండ్లు తీసుకుంటే ఆరోగ్యానికి బాగుంటుందనేది ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

'హార్వెస్ట్' విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న హార్వెస్ట్ యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ నిర్వహించే నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ జూనియర్ సైన్స్‌లో జిల్లా నుంచి తమ విద్యార్థి మాత్రమే ఎంపికైనట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థిని సీహెచ్.కృష్ణమాదుర్ అభినందించిన సందర్భంగా వారు మాట్లాడారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న 32,629మందిలో తమ విద్యార్థి ఒకరుగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐబిటీ బ్రాంచ్ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఐఎన్‌టీఎస్‌ఓలో 'శ్రీచైతన్య' ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్(ఐఎన్‌టీఎస్‌ఓ) ఫైనల్ పరీక్షలో మమత రోడ్‌లోని తమ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు గోకుల్ శ్రీనాథ్, జి.పూజిత తేజశ్వీలను అభినందించిన సందర్భంగా వారు మాట్లాడారు. గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్‌లను దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం చేతన్‌మాదూర్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ శర్మ, రాజ్‌కుమార్, జోషి, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ఎస్ కళాశాల క్రీడా పోటీలు

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని డీఆర్ఎస్ డిగ్రీ కళాశాల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పోటీలను కళాశాల కరస్పాండెంట్ వి.మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ క్రీడా పోటీల్లో బ్యాడ్మింటన్, క్రికెట్ టెన్నికాయిడ్, కబడ్డీ, వాలీబాల్, క్యారమ్స్, చెస్‌లతో పాటు పలు డ్రాయింగ్, మెహిందీ తదితర అంశాల్లో మూడు రోజుల పాటు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్‌పర్సన్ వి.శోభ, ప్రిన్సిపాల్ టి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తమ ప్రాణాలను అర్పించిన అమర వీరుల ఆశయాల సాధనకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకుడు కమ్మకోమటి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని తెట్టెలపాడులో పుసులూరి బుచ్చయ్య వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేపాకుల శివలింగం, పుసులురి పుల్లయ్య మండల కార్యదర్శి కామ్రేడ్ సోమనపల్లి వెంకటేశ్వర్లు, తిమ్మిడి హనుమంతరావు, పుసులూరి గిరిబాబు, గొడుగు విజయ్, బానోత్ శంకర్, తుపాకుల నాగేశ్వరరావు,గొడుగు ముత్తమ్మ, సైదులు, బిల్లగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం/ ఖమ్మంఅర్బన్/ కామేపల్లి: విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్‌లో మరమ్మతులు నేపథ్యాన నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖాధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పీ సబ్‌స్టేషన్ పరిధిలోని ఆర్టీఓ ఆఫీస్ 11 కేవీ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బైపాస్ రోడ్, వికలాంగుల కాలనీ, రమణగుట్ట, శ్రీరాంగిరి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-3 ఏఈ ఆపరేషన్స్ బి.తావుర్యా తెలిపారు. అదే విధంగా నగరంలోని 33/11 కేవీ ఖానాపురం హవేలి సబ్ స్టేషన్‌లో పరిధిలోని శ్రీనగర్ కాలనీ, వైరా రోడ్, ఇందిరానగర్, రోటరీనగర్, పోలీస్ కాలనీ, గోపాలపురం, గొల్లగూడెం ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఖమ్మం అర్బన్ ఏఈ డి.అశోక్ తెలిపారు. అలాగే కామేపల్లి మండలం పొన్నేకల్ సబ్ స్టేషన్ పరిధిలో గల పొన్నేకల్, బండిపాడు, పుల్లూరు, వీఆర్ బంజర గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏఈలు కోరారు.

రేపు పార్లమెంట్ సన్నాహక సమావేశం

కామేపల్లి: ఇల్లెందు బొజ్జాయిగూడెంలో ఆదివారం నిర్వహించే మహబూబాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యాన జరిగే ఈ సమావేశానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

జల బిందెలతో ప్రదర్శన



జల బిందెలతో ప్రదర్శన చేస్తున్న భక్తులు

నేలకొండపల్లి: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం కంఠమహేశ్వరస్వామి–సురమాంబాదేవిల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించాక.. జల బిందెలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దేవాలయంలో విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల కోసం అవస్థలు

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు కోసం ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు అవస్థలు పడ్డారు. ఈ కమిటీకి కి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు చైర్మన్‌గా, ప్రధానోపాధ్యాయులు సభ్యులు, కన్వీనర్‌గా వ్యవహరించనున్న కమిటీకి జాయింట్ అకౌంట్ ఖాతాను ప్రారంభించేందుకు శుక్రవారం చివరి తేదీ కావడంతో మండలంలోని ప్రభుత్వ ఉన్నత, పీఎస్, యూపీఎస్ పాఠశాలలకు చెందిన హెచ్ఎంలు, వీఓల అధ్యక్షురాలు బ్యాంక్‌ల వద్దకు పరుగులు తీశారు. వీరి రాకతో బ్యాంక్ వద్ద సందడిగా మారింది. అమ్మ ఆదర్శ కమిటీ విధి, విధానాలను వివరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దుగ్గి కృష్ణ

కామేపల్లి: సీతారామ ప్రాజెక్టు కాల్వల కింద భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు దుగ్గి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈమేరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యాన స్థానిక తహసీల్దార్ సుధాకర్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా కాల్వ కింద కోల్పోయిన భూములకు రైతుబంధు, రైతు రుణాలు పొందలేకపోతున్నారని, ఈవిషయమై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని, తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు దీవెల రంగయ్య, ఆంగోత్ బాలాజీ, వీరయ్య, నాగేశ్వరరావు, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి సానుకూల పవనాలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీజేపీ శ్రేణులు

ఖమ్మం మామిళ్లగూడెం: మరోసారి ప్రధాని నరేంద్ర మోదీకి సానుకూల పవనాలు వీస్తున్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లాబార్థి సంపర్క అభియాన్ రాష్ట్ర కన్వీనర్ జి.మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మంలో నిర్వహించిన లాబార్థి సంపర్క అభియాన్, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ వర్క్‌షాప్‌లో ఆయన దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఖమ్మం పార్లమెంటరీ కోకన్వీనర్ తాండ్ర వినోద్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మంలో కమలం , మోదీతో మనం అనే నినాదంతో బీజేపీ శ్రేణులు ఖమ్మం ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మోదీ పథకాలపై ముద్రించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరావు, లాబార్థి ఈవీ.రమేశ్, విజయరెడ్డి వెంకటేశ్వరావు, రవి, మంద సరస్వతి, అల్లిక అంజయ్య, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల అడ్డగింత



నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

తిరుమలాయపాలెం: మండలంలోని మేడిదపల్లి గ్రామంలో ఎస్ఆర్‌జీఎస్ పథకం ద్వారా మంజూరైన రూ.15 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎలాంటి గ్రామ సభ నిర్వహించకుండా ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు పనులు చేపట్టడంతో శుక్రవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ శేషాద్రికి వినతిపత్రం అందజేశారు. గ్రామసభ నిర్వహించి ప్రజల ఆమోదం మేరకే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంజనేయులు, ఉప్పలయ్య, సురేశ్, మల్లారెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఖమ్మం మామిళ్లగూడెం: పేద, మధ్య తరగతి ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, తద్వారానే వారి సమస్యలను పరిష్కరించిందని ఆర్యవైశ్య సంఘం తెలిపింది. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘ నాయకుడు మధుసూదన్‌రావు మాట్లాడారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వెంకటేశం, సత్యనారాయణ, విశ్వేశ్వరావు, నగేశ్‌కుమార్, హనుమంతరావు, చక్రవర్తి, కొదుమూరి భద్రయ్య, కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఖమ్మంమయూరిసెంటర్: కమ్మ వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కమ్మ మహాజన సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎర్నేని రామారావు, గొడవర్తి నాగేశ్వరరావులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుతో కమ్మ కులంలోని పేదలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. కమ్మ వారు ఐక్యంగా ప్రభుత్వాన్ని కోరిన వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు.

'ఉపాధి'ని రద్దు చేయడం సరికాదు

ఖమ్మంరూరల్: ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని చూడడం సరికాదని బీకేఎంయూ జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్తగూడెంలో జరుగుతున్న ఉపాధి పనుల ప్రాంతాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉన్నాయని, కానీ పని ప్రదేశంలో మాత్రం కూలీలకు సరైన సౌకర్యాలు లేవన్నారు. ఏడాదిలో 100 రోజుల పని దినాలను కల్పించి రోజుకు రూ. 272 అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని గాంధీ పార్కులో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, వైస్ చైర్మన్ ఆర్.రవీందర్రావు ప్రారంభించగా.. వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే చింతకాని మండలం పాతర్లపాడులో వంద మంది చేనేత కార్మికులకు వంట పాత్రలను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగేశ్వరావు, గోవర్దన్‌రావు, జిల్లా లక్ష్మీనారాయణ, సురేశ్, ఎండీ గౌస్, సాయికుమార్, డాక్టర్లు హరినాథ్‌బాబు, నరసింహారావు, నర్స్ సింధుప్రియ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న సంచుల ప్రదర్శన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ

కూసుమంచి: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం మొక్కజొన్న పరిశోధనా కేంద్రం ఆధ్వర్యాన ఉత్పత్తి చేసిన డీహెచ్ఎం-206 అనే విత్తనాలను శుక్రవారం ప్రదర్శించారు. మండలంలోని కేశ్వాపురం గ్రామంలో ఈ విత్తనాల ప్రదర్శన చేపట్టి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నగేశ్ డీహెచ్ఎం మాట్లాడుతూ.. ఈ విత్తనాలు అందించే దిగుబడి, వాటి ప్రత్యేకతలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఏడీఏ విజయచంద్ర, ఏఓ వాణితో పాటు సీనియర్ శాస్త్రవేత్త మల్లయ్య, కేవీకే వైరా కోఆర్డినేటర్ రవికుమార్, శాస్త్రవేత్త ఫణిశ్రీ, ఏఈఓలు రవితేజ, వంశీకృష్ణ, సాయిరాం, ప్రియాంక, సౌమ్య, కిరణ్మయి పాల్గొన్నారు.

కాన్షీరాంకు నివాళి



నేలకొండపల్లి: కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం/నేలకొండపల్లి: బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి ఖమ్మంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యనారాయణ, నేలకొండపల్లిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పగిడికత్తుల ఈదయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయుల జయంతులను నేటి నుంచి వచ్చే నెల 14 వరకు జరపాలని పిలుపునిచ్చారు. అనంతరం దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్దపాక వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మాదాసు వెంకన్న, గుడిపాటి ముక్కంటి, పి.నాగరాజు, కిరణ్,మహేశ్, భార్గవ్, ప్రతాప్, కల్యాణ్, సత్యం, నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.